# విజయవాడ అభివృద్ధికి ఉమ్మడి కార్యాచరణ

సీపీఐ | సీపీఎం | కాంగ్రెస్ పార్టీలు | ప్రజాసంఘాల మద్దతుతో

విజయవాడ (VMC) స్వతంత్ర మేయర్ అభ్యర్థి

## శ్రీ ఏ.బి. వేంకటేశ్వర రావు





**గ్యాస్ సిలిండర్ గుర్తుకే మన ఓటు**

## మ్యానిఫెస్టోలోని ప్రధాన అంశాలు

**1 అవినీతి, అసమర్థతకు తావులేని సమర్థవంతమైన పాలన**

పారదర్శకమైన, జవాబుదారీ పాలన అందిస్తాం. అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులో నాణ్యతతో పూర్తి చేస్తాం. ప్రజల ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం కల్పిస్తాం.

**2 పట్టణాభివృద్ధి నిధుల్లో న్యాయపరమైన వాటా**

పట్టణ పునరుజ్జీవన పథకంలో విజయవాడకు కేవలం 1% నిధులే కేటాయించారన్న అంశాన్ని ప్రశ్నిస్తాం. జనాభా, అవసరాలకు తగిన నిధుల కోసం కృషి చేస్తాం.

**3 ప్రభుత్వ పన్నుల ఆదాయంలో 10% వాటా**

విజయవాడ నుంచి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వసూలు చేసే పన్నుల్లో కనీసం 10% నగరపాలక సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేస్తాం.

**4 సీఆర్‌డీఏ నిధుల్లో 50% వాటా**

సీఆర్‌డీఏ పరిధి జనాభాలో 50% కంటే ఎక్కువ మంది జనాభా విజయవాడలో నివసిస్తున్నారన్న ప్రాతిపదికన అభివృద్ధి నిధుల్లో 50% వాటా కోరుతాం.

**5 పేద, మధ్యతరగతికి గృహవసతి**

అందుబాటు ధరల్లో గృహవసతి, అర్హులకు చట్టబద్ధమైన రిజిస్టర్డ్ పట్టాలు, గృహ నిర్మాణం మరియు మరమ్మతులకు బ్యాంకు రుణాల అవకాశాల కోసం కృషి చేస్తాం.

**6 మురికివాడలు, కాలువలు, కృష్ణా కరకట్టల అభివృద్ధి**

మురికివాడలు, పునరావాస కాలనీలు, కాలువలు, కృష్ణా కరకట్టలకు ప్రత్యేక నిధుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేస్తాం.

**7 ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

సమగ్ర రవాణా ప్రణాళిక, అవసరమైన ఫ్లైఓవర్లు, వంతెనలు, సబ్‌వేలు, పార్కింగ్, ప్రధాన కూడళ్ల అభివృద్ధికి నిధులు, అనుమతుల కోసం కృషి చేస్తాం.

**8 ఇంటి పన్ను పెంపుపై మూడేళ్ల నిలుపుదల**

ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం రద్దు కోరుతాం. మూడేళ్లపాటు ఇంటి పన్ను పెంపు నిలిపివేసేందుకు, హేతుబద్ధమైన పన్ను విధానానికి కృషి చేస్తాం.

**9 ఉపాధి కల్పనకు ప్రాధాన్యత**

చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, వ్యాపారాలు, సేవారంగం, పర్యాటకం, స్వయం ఉపాధిని ప్రోత్సహించి యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పిస్తాం.

**10 చిరువ్యాపారులకు రక్షణ**

వీధి, తోపుడు బండ్ల వ్యాపారులకు గుర్తింపు కార్డులు, వ్యాపార స్థలాలు, రుణాలు అందేలా చర్యలు తీసుకుంటాం. వేధింపులు, అక్రమ వసూళ్లను అరికడతాం.

**11** **వ్యాపారులపై వేధింపుల నివారణ**

అనవసర అధికార జోక్యం, అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేస్తాం. లైసెన్సులు, అనుమతుల ప్రక్రియను సులభతరం చేసి వ్యాపారుల ఫిర్యాదులకు పరిష్కారం కల్పిస్తాం.

**12** **24X7 స్వచ్ఛమైన మంచినీరు**

ప్రతి ఇంటికీ రోజంతా స్వచ్ఛమైన నీటి సరఫరా లక్ష్యంగా వ్యవస్థను ఆధునీకరిస్తాం. లీకేజీలు తగ్గించి నీటి నాణ్యతను పర్యవేక్షిస్తాం. ఛార్జీలను హేతుబద్ధీకరిస్తాం.

**13** **బుడమేరు ముంపు నివారణ**

బుడమేరు వరదలకు శాశ్వత పరిష్కారాల కోసం కృషి చేస్తాం. వర్షపు నీటి డ్రైనేజీ, కాలువల పూడికతీత, వరద నియంత్రణ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తాం.

**14** **ప్రజారోగ్యం - దోమల నివారణ**

పారిశుధ్యాన్ని పటిష్టం చేసి నిల్వ నీరు, చెత్తను తొలగిస్తాం. దోమల ఉత్పత్తి కేంద్రాల నియంత్రణ, అంటువ్యాధుల నివారణకు నిరంతర చర్యలు చేపడతాం.

**15** **విద్య, వైద్యం, క్రీడలు, వినోదం**

మున్సిపల్ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, క్రీడా మైదానాలు, పార్కులు, వినోద ప్రదేశాల్లో సౌకర్యాలు, నిర్వహణను మెరుగుపరుస్తాం.

**16** **గోతులు లేని రోడ్లు - సురక్షిత ఫుట్‌పాత్‌లు**

మురికివాడలు, పునరావాస కాలనీలు, కాలువలు, కృష్ణా కరకట్టలకు ప్రత్యేక నిధుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేస్తాం.

**17** **బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు భద్రత**

హక్కులు, గౌరవం, సమాన అవకాశాలను పరిరక్షిస్తాం. వీధి దీపాలు, సురక్షిత ప్రజా ప్రదేశాలు, ఫిర్యాదు పరిష్కారం, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇస్తాం.

**18** **మున్సిపల్ ఆస్తుల పరిరక్షణ**

మున్సిపల్ భూములు, భవనాలు, మార్కెట్లు, పార్కుల అన్యాయ విక్రయాన్ని అడ్డుకుంటాం. ఆస్తుల వివరాలు బహిర్గతం చేసి, యూజర్ ఛార్జీల జీవో 673 రద్దు కోరుతాం.

**19** **ఆటోనగర్, వాణిజ్య కేంద్రాల అభివృద్ధి**

ఆటోనగర్, మార్కెట్లు, వాణిజ్య కేంద్రాల్లో రోడ్లు, డ్రైనేజీ, పార్కింగ్, వీధి దీపాలు, పారిశుధ్య సౌకర్యాలు మెరుగుపరుస్తాం.

**20** **యువతకు ప్రోత్సాహం**

విద్య, ఉపాధి, నైపుణ్య శిక్షణ, స్టార్టప్‌లు, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరిస్తాం. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం పెంచుతాం.

**21** **ప్రజా రవాణాకు ₹10,000 కోట్ల నిధులు**

విభజన చట్టంలోని సంబంధిత నిబంధనల ఆధారంగా ప్రజా రవాణా అభివృద్ధికి కేంద్రం నుంచి ₹10,000 కోట్ల నిధుల కోసం రాష్ట్రంతో సమన్వయంగా కృషి చేస్తాం.

**22** **ప్రజల భాగస్వామ్యంతో నగరపాలన**

ప్రతి నెలా కౌన్సిల్ సమావేశం, ప్రతి మూడు నెలలకు వార్డు, నగర ప్రజా కౌన్సిళ్లు నిర్వహిస్తాం. నిధులు, పనుల పురోగతిని ప్రజలకు వెల్లడిస్తాం.

**23** **ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ**

భావప్రకటనా స్వేచ్ఛ, చట్టబద్ధమైన శాంతియుత ఆందోళనలకు అండగా నిలుస్తాం. ప్రజల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

**24** **కార్మికులు, ఉద్యోగుల ప్రయోజనాలు**

మున్సిపల్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది హక్కులు, సకాలంలో వేతనాలు, పని భద్రత, చట్టబద్ధ ప్రయోజనాలు కోసం చర్యలు తీసుకుంటాం.

**గ్యాస్ సిలిండర్**
**గుర్తుకే**
**మన ఓటు**

## VOTE FOR CHANGE, VOTE FOR ABV